# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

మంగళవారం ఫిబ్రవరి 6 2024 పేజీలు : 8


## పకడ్బందీగా టెన్త్, ఇంటర్ పరీక్షలు

- మార్చి 1 నుంచి ఇంటర్మీడియట్, మార్చి 18 నుంచి టెన్త్ పరీక్షలు
- పక్కాగా ఏర్పాట్లు చేయాలి
- జిల్లా కలెక్టర్ హరినారాయణన్



3



## సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో...

# రైటర్లదే రాజ్యం!

### యథేచ్ఛగా వసూళ్ల దందా!

- అడిగినంత ఇస్తేనే రిజిస్ట్రేషన్లు
- వసూళ్లకు నిలయాలు.. అవినీతికి ఆనవాళ్లు
- గూడూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు
- ఆమ్యామ్యాలకే అధిక ప్రాధాన్యత
- దళారులు, డాక్యుమెంట్ రైటర్ల కనుసన్నల్లోనే రిజిస్ట్రేషన్లు
- పైసలు ఇస్తేనే పనులు చక్కబెడుతున్న సిబ్బంది
- అక్రమ రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వ ఆదాయానికి లక్షల్లో గండి

2

జిల్లాలోని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు వసూళ్లకు నిలయాలుగా మారుతున్నాయి. పత్రాలన్నీ సక్రమంగా ఉన్నా.. ముడుపులు చెల్లిస్తేనే పనులు ముందుకు సాగుతాయి లేదంటే.. ఫైలు కదిలే ప్రసక్తే ఉండదు. కొందరు డాక్యుమెంట్ రైటర్లే వసూళ్ల రాయుళ్లుగా చలామని అవుతూ ప్రభుత్వ నియమ నిబంధనలకు, ప్రభుత్వాదాయానికి భారీగా గండి కొడుతున్నారు. అయితే ఇందులో పై అధికారులకు వాటాలు అందుతాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. జిల్లాలోని గూడూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోని అధికారులు ఒక్కో పనికి.. ఒక్కో రేటు ఫిక్స్ చేసినట్టు సమాచారం మెండుగా వినపడుతుంది.

గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :



## చంద్రబాబుతోనే...

# భవిష్యత్తుకు గ్యారెంటీ

రాష్ట్రంలో ఎక్కడ చూసినా అక్రమాలు, అన్యాయాలు, దౌర్జన్యాలు

- రాష్ట్రాభివృద్ధి ఒక్క విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబేకే సాధ్యం
- సీఎం జగన్ రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారు
- టీడీపీ హయాంలోనే అన్ని వర్గాల సమన్యాయం జరిగింది
- రాష్ట్ర భవిష్యత్తు కోసం టీడీపీని తప్పకుండా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిది
- మాజీ ఎమ్మెల్యే పాశం సతీమణి సంధ్యారాణి

2

ప్రజాప్రశ్న బుధవారం 7 ఫిబ్రవరి 2024



## రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవు

### మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు

**రాము -ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారమే ఆటో డ్రైవర్లు తమ ఆటోలు నడుపుకోవాలని, నిబంధన లు అతిక్రమిస్తే కఠినమైన చర్యలు తప్పవని ఓజిలి ఎస్సై పి రవిబాబు హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం ఫ్రెండ్లీ పోలీస్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన ఓజిలి ఆర్టీసీ బస్టాండ్ ఆటో స్టాండ్ లో డ్రైవర్లతో ఫ్రెండ్లీగా పలు సూచనలు సలహాలు అందించడమే కాకుండా వారి సాధక బాధలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ఆటోలను అతివేగం గా నడపడం ఎంతో ప్రమాదకరమని సూచించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం చట్ట విరుద్ధవని ప్రమాదాలకు దారితీస్తుంది అన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి ఆటోలు నడిపితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మీకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే తనతో నేరుగా లేదా ఫోన్లో గాని తెలియజేస్తే తను వెంటనే స్పందిస్తానన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా వదిలి పెట్టేది లేదన్నారు. ప్రయాణికులతో సఖ్యతగా మెలగాలని వారికి ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా చూడాలన్నారు. మీ చుట్టుపక్కల ఏవైనా సంఘటన జరిగితే వెంటనే తనకు తెలియ చేయాలన్నారు. తానెప్పుడు ఫ్రెండ్లీ పోలీస్ గా మీకు అందుబాటులో ఉంటానని ఏ సమస్య పరిష్కారానికైనా నేను సిద్ధంగా ఉంటానని తెలియజేశారు. ఆయనతోపాటు సిబ్బంది ఉన్నారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రైటర్లదే.. రాజ్యం

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)**

పేరుకే గూడూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు.. కానీ అక్కడంతా డాక్యుమెంట్ రైటర్లదే హవా.. రిజిస్టేషన్ కార్యాలయాల సమీపంలో అనధికారికంగా ఆఫీసులను ఏర్పాటు చేసుకుని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు అని ఆరోపణలు ఉన్నాయి.కొనుగోలు, అమ్మకందారుల డాక్యుమెంట్లను రెడీ చేయాల్సిన రైటర్లు సబ్-రిజిస్ట్రార్ సిబ్బందికి అదనపు ఆదాయ వనరుగా మారారు. అక్రమాలు బయట పడకుండా, సిబ్బంది తప్పులు ఎవరికీ కనపడకుండా చూడడంలో వారిదే ప్రధాన పాత్ర. వారిని కాదంటే రిజిస్ట్రేషన్ ఆఫీస్ లో ఫైళ్లు ముందుకు కదలదు. అధికారులు కొర్రీలు పెడుతూ పార్టీలను తిప్పించుకుంటారు. కొందరు రిజిస్ట్రార్లే ప్రైవేటు వ్యక్తులకు నెలనెలా కొంత మొత్తం చెల్లించి ఏజెంట్లుగా నియమించుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో డాక్యుమెంట్ రైటర్లు లేనిదే పని కావడం లేదు. వారి ఆధ్వర్యంలో మామూళ్ల పర్వం యథేచ్ఛగా సాగుతోంది. వారు చెబితేనే..ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకునే పార్టీలు(అమ్మకం, కొనుగోలుదారులు) చలా నా రూపంలో నిర్ణీత మొత్తం చెల్లించాలి. రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యాక సంబంధిత డాక్యుమెంట్లు కొనుగోలు దారుల చేతికి రావాలి. ప్రభుత్వ నిబంధనలు ఇలా ఉన్నా పార్టీలు నేరుగా రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్లకుండా అనధికారికంగా ఏర్పాటు చేసుకున్న డాక్యుమెంట్ రైట ర్ల ఆఫీసులనే ఆశ్రయిస్తున్నారు. సంబంధిత ఆస్తి విలువ ఆధారంగా పర్సంటేజీ రూపంలో రైటర్లు వారి నుంచి వసూలు చేస్తున్నారు.

### యథేచ్ఛగా వసూళ్ల దందా..

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద ఎన్నో ఏళ్లుగా తిష్టవేసిన డాక్యుమెంట్ రైటర్లు రిజిస్ట్రేషన్లలో చక్రం తిప్పుతున్నారు. వారికి ఎలాంటి లైసెన్స్ లు లేవు. ఎలాంటి నియంత్రణ లేదు. డాక్యుమెంట్ రైటర్లు తయారు చేసి ఇచ్చిన డాక్యుమెంట్లనే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది అంగీకరిస్తున్నారు. రైటర్లు తయారు చేసే ఒక్కో డాక్యుమెంట్ కు రూ. 2వేల నుంచి రూ. 3వేల వరకు వసూలు చేస్తున్నారు. డాక్యుమెంట్ రైటర్లందరూ సిండికేట్ గా ఒకటే రేటును నిర్ణయించుకుని వసూలు చేస్తున్నారు. డాక్యుమెంట్ తయారీకి ఎంత తీసుకోవాలనే విషయమై ప్రభుత్వ నిర్ణయమేది లేదని రిజిస్ట్రార్ కార్యాలయ వర్గాలు తెలియజేస్తున్నాయి.

పైగా రైటర్ల వ్యవస్థ అనధికారం కావ డంతో వసూలు చేసే చార్జీలపై నియంత్రణ లేదు. రైటర్లు కొత్తగా డాక్యుమెంట్ తయారు చేసేదేమీ లేదు. కంప్యూటర్లలో పొందుపరిచి ఉన్న డాటానే మార్చి పావుగంటలో డాక్యుమెంట్ రేడీ చేసి చార్జీలు వసూలు చేస్తున్నారు. ఆస్తుల రిజిస్ట్రేషన్ కు సంబంధించి ఎవైనా సమస్యలుంటే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సిబ్బందికి కాసుల పండుగే. ఇలాం టి వాటికి రూ. 50వేల నుంచి రూ. లక్షల వరకూ వసూలు చేస్తున్నట్లు తెలుస్తున్న ది. పలు సందర్భాలలో డాక్యుమెంట్లు సరిగా ఉన్నా ఏదో సమస్య సృష్టించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది పెండింగ్ లో పెడుతున్నారు. డబ్బు ముడితే కానీ అవి కదలవు. ఈ డబ్బును కూడా డాక్యుమెంట్ రైటరే వసూలు చేసి కార్యాలయ సిబ్బందికి అందజేస్తున్నట్లు సమాచారం. బహిరంగంగా ఈ కాసుల దందా సాగుతున్న ఏసీబీ అధికారులు మాత్రం ఇటువైపు తొంగి చూడడంలేదు.

## చంద్రబాబుతోనే...భవిష్యత్తుకు గ్యారెంటీ



**రాము -గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్)**

చంద్రబాబు అధికారంలోకి రావడం ద్వారా రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ అని గూడూరు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జ్ పాశిం సునీల్ కుమార్ సతీమణి సంధ్యా రాణి అన్నారు.గూడూరు పట్టణం 3వ వార్డు సాదుపేట సెంటర్ నందు స్థానిక నాయకులు పచ్చవ నరసింహ నాయుడు, తక్కిళ్ల పాటి చంద్ర మౌళి, మైనంపాటి మోహన్,పచ్చవ శ్రీధర్, యాల్ల రమేష్ నాయుడు, రత్నం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా.ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేకవిధానాలనుతెలుపుతూ.చంద్రబాబుఅధికారం లోకి వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆమె ప్రజలను కోరారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఆడబిడ్డ కు నెలకు రూ. 1500 రూపాయలు, చదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ. 15,000, ప్రతి రైతుకు ఏడాదికి, రూ. 20వేల రూపాయలు, నిరుద్యోగులకు యువగళం నిధి నుంచి నెలకు రూ. 3 వేలు, నిరుద్యోగ భృతి, ఇంటింటికి తాగునీటి కులాయి కనెక్షన్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందని ప్రజలకు వివరించారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కుఓట్లు వేసి గూడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు.రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీ వర్గాలపై దాడులు ఎక్కువయ్యాయని, టిడిపి మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల్లో చెప్పిన విధంగా రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రాగానే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రక్షణ కల్పించే చట్టాన్ని తీసుకొస్తామని హామీ ఇచ్చారు. కావున ప్రతి ఒక్కరూ బాగా కష్టపడి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని పల్లె కాలనీవాసులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,బిల్లు చెంచు రామయ్య,మస్తాన్ నాయుడు , రవీంద్ర రెడ్డి,జనార్దన్ రెడ్డి, అలీ హుస్సేన్,కోటేశ్వరరావు, మహిళలు మట్టం శ్రావణి రెడ్డి ,శైలజ,నెలటూరు సుప్రజ,సుధ,లక్ష్మీ,రేవతి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



*రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులను చక్కదిద్ది, మళ్లీ అభివృద్ధి పథంలో నడిపించాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని, టీడీపీ అధికారంలోకి రావడం చారిత్రక అవసరమని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ సతీమణి తేదేపా నాయకురాలు పాశిం సంధ్యా రాణి అన్నారు. .రాష్ట్రంలో ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్ని రంగాలు భ్రష్టు పట్టి సంక్షో భంలో కూరుకుపోయాయన్నారు. వాటిని మళ్లీ సరిది ద్ది, గాడిలో పెట్టాలంటే దేశంలోనే గొప్ప విజన్ నున్న నాయకుడిగా గుర్తింపు పొందిన చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమన్నారు. ఈ నిజాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. నిరుద్యోగ యువత నిరాసా నిస్పృహలను పారద్రోలడానికి 20 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని, నెలకు రూ.3వేలు గౌరవ భృతి చెల్లిస్తామని చంద్రబా బు హామీ ఇవ్వడం సంతోషంగా ఉంద న్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు గా టీడీపీ పరిపాలన ఉంటుందన్నారు. అన్ని వర్గాల ప్రయోజనాలు కల్పించేలా టీటీపీ పాలన సాగిస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి అటు రాష్ట్రాన్ని, గూడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రజలను కోరారు.*

ప్రజాప్రశ్న
బుధవారం 7 ఫిబ్రవరి 2024

# వైఎస్ఆర్ సేవాదళ్ జిల్లా కార్యదర్శిగా గెడి శ్రీధర్ రెడ్డి నియామకం

**రాము –ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా వైఎస్ఆర్ సేవాదళ్ కార్యదర్శి గా ఓజిలి మండలం కురుగొండ గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ సీనియర్ నాయకులు గెడి శ్రీధర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా కొత్తగా నియమతులైన వైయస్సార్ సేవాదళ్ జిల్లా కార్యదర్శి గె డి శ్రీధర్ రెడ్డి సీఎం జగన్ మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే సంజీవయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిష్టానం అప్పజెప్పిన బాధ్యతను నిబద్ధతతో, నిజాయితీగా నిర్వహించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయడమే తన ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగిన నీతికి నిజాయితీకి కేరాఫ్ అడ్రస్ గా పేరు తెచ్చుకున్న సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. వైయస్సార్ సేవాదళ్ జిల్లా కార్యదర్శిగా గె డి శ్రీధర్ రెడ్డిని నియమించడం పట్ల కురుగొండ గ్రామ యువతో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్ మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే తెలుగు సంజీవయ్య అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఆయన తెలియజేశారు



సూర్యుడు తూర్పున ఉదయించడం ఎంత నిజమో 2024 ఎన్నికల్లో సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య గెలవడం అంతే నిజమని ఆయన తెలిపారు.ఏపీ ఎన్నికల్లో వైసీపీ విజయం ఖాయమని తెలిపారు.ఏపీ ప్రజలు, సూళ్లూరుపేట నియోజకవర్గం ప్రజలు సీఎం జగన్ మోహన్ రెడ్డి కు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కు రానున్న నున్న ఎన్నికల్లో విజయాన్ని అందించబోతున్నారని వైసీపీ విజయ గెలుపు తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 98శాతం నెరవేర్చిన ఘనత మన ప్రభుత్వానిదని, ప్రతి కార్యకర్త కాలర్ ఎగరేసేలా జగనన్న, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాలన ఉందని రాష్ట్రంలోని అన్ని, వర్గాల ప్రజలు ఏ సమస్యా లేకుండా సమసమానత్వ భావంతో.సుఖ సంతోషాలతో.. ఆయురారోగ్యాలతో జీవించా కాలన్నదే ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి, కిలివేటిసంజీవయ్య అభిమతమని తెలిపారు. అందుకోసమే ఆయన రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు చిత్తశుద్ధితో పూనుకున్నారనీ. పెత్తందారు లపై ఒంటరి పోరుకు సన్నద్ధమయ్యారనీ.ఆయన వెల్లడిం చారు.ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడం ఖాయమని మళ్లీ ఎమ్మెల్యేగా సంజీవయ్య రావడం తథ్యమని మండల మహిళా అధ్యక్షురాలు పాకనాటి ప్రవీణ తెలిపారు.దేశంలో , రాష్ట్రంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన అతికొద్ది మంది ముఖ్యమంత్రుల, ఎమ్మెల్యేల జాబితాలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ముందు వరుసలో నిలిచారు అని అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే అనేక ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన సీఎంగా జగన్మోహన్ రెడ్డి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఖ్యాతి గడించారు అని ఆయన అన్నారు

# పకడ్బందీగా టెన్త్, ఇంటర్ పరీక్షలు..!

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** జిల్లాలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులందరూ సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి ఒకటో తేదీ నుంచి 20వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ చెప్పారు. 81 పరీక్షా కేంద్రాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలకు 52076 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. వీరిలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు 25202 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 24243, ఒకేషనల్ విద్యార్థులు 2631 మంది ఉన్నారు. 4 ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అలాగే మార్చి 18వ తేదీ నుంచి 30 తేదీ వరకు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల మధ్య 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లావ్యాప్తంగా 176 పరీక్షా కేంద్రాల్లో జరగనున్న 10వ తరగతి పరీక్షలకు మొత్తం 32834 మంది విద్యార్థులు హాజరుకానున్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 10 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ విజయవంతం చేయాలన్నారు. పరీక్ష సమయానికి నిర్ణీత సమయాన్ని కంటే ముందుగానే పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు చేరుకునేలా అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులందరూ ఎలాంటి టెన్షన్ లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ రెండు పబ్లిక్ పరీక్షలకు సంబంధించి పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీలు, మండల కేంద్రాల్లో సమన్వయ కమిటీల ను ఏర్పాటుచేసి అన్ని పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులను తనిఖీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ శాఖ ద్వారా పరీక్ష కేంద్రాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లను చేయాలని, పరీక్షల సమయంలో 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఎక్కడా కూడా జిరాక్స్ కేంద్రాలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎటువంటి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించ



కుండా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో గుర్తింపు పొందిన అధికారులు, సిబ్బంది మాత్రమే ఉండాలన్నారు. ఇతర వ్యక్తులు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పరీక్షా కేంద్రాలలో వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సరఫరా చేయాలని, అలాగే ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షల సమయంలో అంతరాయం లేని నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్తు శాఖ అధికారులకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో త్రాగునీరు ఏర్పాటు చేయాలని సూచించారు. మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. జిల్లాలోని ఆయా మున్సిపాలిటీల ద్వారా పరీక్షా కేంద్రాల వద్ద శానిటేషన్ పనులను చేయించాలని అన్నారు. ఆర్ టి సి వారు విద్యార్థులకు సౌకర్యవంతంగా పరీక్షలకు ఒక గంట ముందుగానే వెళ్ళే విధంగా వివిధ గ్రామాల నుంచి బస్సులను ఏర్పాటు చేయాలని అన్నారు. రవాణా శాఖ ద్వారా పరీక్షల ప్రశ్న పేపర్ల పంపిణీకి వాహనాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లను చేసి పరీక్షలను విజయవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. తొలుత జిల్లాలో పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణకు చేపట్టాల్సిన కార్యాచరణ పై ఆర్ ఐ ఓ శ్రీనివాసులు, డిఈవో గంగాభవాని కమిటీ సభ్యులకు వివరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్, డిఆర్ఓ లవన్న, ఏ ఎస్ పి శ్రీనివాసులు, డిటిసి చందర్, డి పి ఓ సుస్మిత, అడిషనల్ కమిషనర్ శర్మద, డిప్యూటీ డీఈవో లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఓజిలి ఎస్సైను కలిసిన ఆటో డ్రైవర్లు



**రాము –ఓజిలి ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) :** ఓజిలి ఎస్సైగా రవిబాబు నూతనంగా బాధ్యతలు స్వీకరించడంతో ఓజిలి ఆటో డ్రైవర్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలబాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు ఎన్.కాలేషా, మాబు బాషా,కస్తూరయ్య, దాసరి సాయి ప్రసాద్, మునగపాటి వెంకటేశ్వర్లు, కాటురు శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి




**రాము –గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** గూడూరు లోని మార్కెట్ సెంటర్ సి.ఐ.టి.యు ఆటో కార్మికుల జనరల్ బాడీ సమావేశం మంగళవారం సి.ఐ.టి.యు కార్యాలయంలో వి.కోటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సి.ఐ.టి.యు ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బివి రమణయ్య మాట్లాడుతూ భారతీయ న్యాయ సంహిత 2023 లోని చట్టంలోని డ్రైవర్ల మెడకు ఉరితాడుగా మారుతున్న 106(1)మరియు 106(2) సెక్షన్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.”హిట్ %డ% రన్”పేరుతో డ్రైవర్ కు 10 సంవత్సరముల వరకు జైలు శిక్ష జరిమానా విధించపడుతుంది. ఈ ప్రమాదకరమైన చట్టం రద్దు చేయాలని ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా రవాణారంగ కార్మికులు తప్పనిసరిగా బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ తరుణంలో ఆటో కార్మికులు దాని వల్ల వేలాది కుటుంబాలు రోడ్ల పాలవుతా యని, కేంద్ర ప్రభుత్వం తీసుకొని వస్తున్న మోటార్ వెహికల్ యాక్ట్ వెంటనే రద్దు చేసి రవాణారంగ కార్మికులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సి.ఐ.టి.యు ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారత్ బంద్ జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వి. కోటయ్య, కార్యదర్శి బి.రమేష్ బల్లి పెంచలయ్య, వెంకటేశ్వర్లు, దినేష్, జి.సుధాకర్, పి.మహేష్ రఫీ,సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల మృతదేహాలకు పోస్టుమార్టం

**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం ఉప్పు వంక గ్రామానికి చెందిన పునీత్ కుమార్(11), తేజేశ్వర్(9), కన్నయ్య(9),స్కూల్ ముగించుకుని సోమవారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో సమీపాన ఉన్న చెరువు వద్ద ఆడుకుంటూ ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. దీంతో ఆ కుటుంబాలలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఈ సంఘటన చూసి గ్రామంలోని ప్రజలు కన్నీటి పర్వతమయ్యారు. విషయం తెలుసుకున్న పాకాల సిఐ రాజ గోపాల్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. పాకాల సిఐ రాజగోపాల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. చిన్నారుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని పేర్కొన్నారు.



ప్రజాప్రశ్న
బుధవారం 7 ఫిబ్రవరి 2024



## టీటీడీ ఆలయాల అర్చకులకు పునశ్చరణ తరగతులు ప్రారంభం

**తిరుమల ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** టీటీడీ ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు శ్రీ వేంకటేశ్వర ఉద్యోగుల శిక్షణ సంస్థ(శ్వేత) ఆధ్వర్యంలో మూడు రోజుల పునశ్చరణ తరగతులు మంగళవారం తిరుపతిలోని ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎస్వీ వేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి మాట్లాడుతూ ఆగమాలు సాక్షాత్తు భగవంతుడు ఉపదేశించినవని, అలాంటి ఆగమాల్లో పేర్కొన్న విధంగా ఆలయాల్లో సంప్రదాయబద్ధంగా అర్చకత్వం చేయాలని కోరారు. ఇలాంటి పునశ్చరణ తరగతులు అర్చక వ్యవస్థ పటిష్టానికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. శ్వేత సంచాలకులు భూమన్ మాట్లాడుతూ ఇలాంటి పునశ్చరణ తరగతుల ద్వారా అర్చకులు పాండిత్యాన్ని సంపాదించవచ్చన్నారు. వైఖానస ఆగమంలోని నిగూఢమైన విషయాలను తెలుసుకుని భక్తులు సంతృప్తి చెందేలా అర్చకత్వం చేయాలని కోరారు. ఈ తరగతుల్లో ఆరోగ్య సూత్రాలపై కూడా శిక్షణ ఇస్తామన్నారు. పాంచరాత్ర, శైవాగమ అర్చకులకు కూడా పునశ్చరణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. తిరుమల శ్రీవారి ఆలయ ప్రధానార్చకుల్లో ఒకరైన వేణుగోపాల దీక్షితులు మాట్లాడుతూ పూజా కైంకర్యాలు నిష్టతో ఎలా చేయాలనే విషయాలను తెలియజేశారు. కట్టు, బొట్టు సంప్రదాయాలను పాటించి అర్చకులు సమాజంలో ఆదర్శవంతంగా నిలవాలన్నారు. ఇలాంటి పునశ్చరణ తరగతుల ద్వారా అర్చకుల నైపుణ్యం మరింత పెరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ వైఖానస ఆగమ సలహాదారు పి.సీతారామాచార్యులు, టీటీడీ ఆలయాల వైఖానస అర్చకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత ఆదాలన్నకు అభినందనలు

▸▸ కొండ్రెడ్డి రంగారెడ్డి ▸▸ ప్రజా ఆదరాభిమానాలతో ఏడాది పూర్తి

▸▸ రూ.150 కోట్ల పైబడి నిధులతో రూరల్ నియోజకవర్గ అభివృద్ధి

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్చార్జ్ గా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భముగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజల తరఫున హార్దిక శుభాభినందనలు తెలియజేస్తున్నామని నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరు రూరల్ ఇన్చార్జ్ గా 2023 ఫిబ్రవరి 6వ తేదీన పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నేటి వరకు వివిధ రకాలుగా రూ.150 కోట్లకు పైబడి అభివృద్ధి నిధులు మంజూరు చేయించి అభివృద్ధి నిర్మాణ పనులను పూర్తిచేసిన ఘనత ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి దక్కుతుందని విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. అతి తక్కువ సమయంలో రూరల్ నియోజకవర్గంలో యుద్ధ ప్రాతిపదికన ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజా నాయకులుగా నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలు చూరగోరిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి ప్రజలందరు రానున్న ఎన్నికల్లో సంపూర్ణ మద్దత్తు ఇచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి ప్రజలను కోరారు. అభివృద్ధి ప్రదాత ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి మరోసారి నియోజకవర్గం ప్రజల తరఫున ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామని ఆయన ప్రకటనలో తెలిపారు.



## చట్టసభల్లో ఓబీసీలకు రిజర్వేషన్లు పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టాలి

▸▸ ఓబీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

▸▸ ఓబీసీలకు బడ్జెట్ లో లక్ష కోట్లు కేటాయించాలి

▸▸ న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర బీసీల ధర్నాలో రాజ్యసభ సభ్యులు శ్రీ బీద మస్తాన్ రావు




**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** న్యూఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర జరిగిన బీసీల మహా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, ఆర్ కృష్ణయ్య మరియు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన బీసీ నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా బీద మస్తాన్ రావు మాట్లాడుతూ సామాజిక-ఆర్థిక కుల గణన ద్వారా ఓబిసిల జనాభా, సామాజిక-ఆర్థిక స్థితిగతులపై ఖచ్చితమైన మరియు నవీకరించబడిన సమాచారాన్ని సేకరించడానికి క్రమం తప్పకుండా కుల-ఆధారిత సర్వేలను నిర్వహించడం జరిగిందన్నారు. ఒబిసీల కోసం రిజర్వేషన్ విధానాన్ని సమర్థవంతంగా, పారదర్శకంగా అమలు చేయడం మరియు వారి సాధికారత, అభివృద్ధిపై దాని ఫలితాలు, ప్రభావాలను పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఓబిసీల సంక్షేమం, అభివృద్ధికి ప్రత్యేకించి విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత, సామాజిక భద్రత కోసం మరిన్ని నిధులు వనరులను కేటాయించడం జరిగిందన్నారు. రాజకీయాలు, పరిపాలన, న్యాయవ్యవస్థ, మీడియా, విద్యాసంస్థలు, క్రీడలు, వినోదం, వ్యాపారం, పౌర సమాజం వంటి వివిధ రంగాలలో ఓబిసీల మరింత భాగస్వామ్యాన్ని, నాయకత్వాన్ని ప్రోత్సహించడం జరగాలని ఆయన కోరారు. వెనుకబడిన తరగతుల జాతీయ కమిషన్, జాతీయ వెనుకబడిన తరగతుల ఆర్థిక మరియు అభివృద్ధి కార్పొరేషన్ మరియు సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ వంటి ఓబిసీల ప్రయోజనాలను పరిరక్షించడానికి, ప్రోత్సహించడానికి బాధ్యత వహించే సంస్థలు, యంత్రాంగాలను బలోపేతం చేయండి అని పిలుపునిచ్చారు. ఓబీసీ మహిళలు మరియు యువతకు విద్య, ఉపాధి, ఆరోగ్యం, భద్రత, నాయకత్వం మరియు సాధికారత కోసం మరిన్ని అవకాశాలు, మద్దతును అందించడం ద్వారా వారికి అధికారం కల్పించడం జరగాలన్నారు. అక్టోబర్ 2017లో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 340 ప్రకారం బీసీ ఉప-వర్గీకరణ ఆలోచనను అన్వేషించడానికి భారత రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ఢిల్లీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జి. రోహిణి నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల కమిషన్‌కు నోటీసు ఇచ్చారని, జి. రోహిణి కమిటీ తన నివేదికను సమర్పించింది, దీనిపై విస్తృతంగా చర్చించి నివేదిక అమలుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో దాదాపు 75 కోట్ల మంది ఓబీసీలు ఉన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో ఓబీసీలు ఉన్నప్పటికీ వారికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడంతో విద్యా, ఉద్యోగ రంగాల్లో న్యాయం జరగడం లేదు. కేంద్రంలో మొత్తం 72 మంత్రిత్వ శాఖలు ఉన్నాయని, సహకార, మత్స్య శాఖలు ఇటీవల ఏర్పాటయ్యాయి. ఇందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నామని, ఓబీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జీకి విజ్ఞప్తి చేసామని, ప్రధానమంత్రి స్వయంగా ఓబీసీ. ఓబీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కాబట్టి కేంద్రంలో వెంటనే ఓబీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చట్టసభల్లో ఓబీసీలకు రిజర్వేషన్లు తప్పనిసరి చేస్తూ పార్లమెంట్‌లో బిల్లు పెట్టాలని ఓబీసీలు డిమాండ్ చేస్తున్నాయని అన్నారు. వైఎస్సార్‌సీపీ మూడేళ్ల క్రితం రాజ్యసభలో ప్రైవేట్ బిల్లును కూడా ప్రవేశపెట్టిందని, దీనికి పలు పార్టీలు మద్దతు ప్రకటించినా కేంద్రం నుంచి సానుకూలత లేకపోవడంతో పెండింగ్‌లో ఉందన్నారు. ఓబిసీలకు తగిన ఆర్థిక సహాయం కేంద్రం తగిన న్యాయం చేయడం లేదన్నారు. ఓబీసీలకు కనీసం లక్ష కోట్ల బడ్జెట్ ఇవ్వాలని, అలాగే రాష్ట్రాల్లో అమలవుతున్న పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలి అని బీద మస్తాన్ రావు డిమాండ్ చేశారు.

## వైకాపా అరాచక పాలనకు... చరమగీతం పాడండి

▸▸ చంద్రబాబు నాయుడును ఆశీర్వదించండి

▸▸ గణపర్తి కిషోర్ నాయుడు

▸▸ అడుగడుగునా నీరాజనం, ప్రజాదరణతో స్పీడందుకున్న సైకిల్

▸▸ గుణపాటిపాలెంలో ఇంటింటి తెలుగుదేశం,బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీపై ప్రచారం.



**చిట్టమూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తెలుగు జాతి అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడు చంద్రబాబు నాయుడని తెదేపా చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ గూడూరు ఇన్చార్జి,మాజీ శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం చిట్టమూరు మండలం గుణపాటిపాలెంలో స్థానిక నాయకులు నరమాల మోహనయ్య,సుబ్రహ్మణ్యం రెడ్డి,అంకబాబు,హరి,కలికిరి సుబ్రహ్మణ్యంలతో కలిసి ఇంటింటికి తెలుగుదేశం,బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ లపై 7వ రోజు ప్రచారం నిర్వహించారు.మినీ మేనిఫెస్టోపై ఇంటింట ప్రచారం నిర్వహించి,కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి పట్టు కొమ్మలైన గ్రామాలను అభివృద్ధి పదాన నడిపి,అన్ని వర్గాలకు అండగా,అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబు నాయుడుదే అన్నారు. నాలుగు దశాబ్దాలుగా నిర్విరామంగా ప్రజా క్షేమం కోసం కృషిచేసిన చంద్రబాబు మచ్చలేని నాయకు డన్నారు.రాష్ట్రంలో అన్యా యాలు,అక్రమాలతో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తూ జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపుతోనే నిరాధార ఆరోపణలతో 53 రోజుల పాటు బాబును జైల్లో ఉంచి వికృతానందం పొందారని ఆవేదన వ్యక్తం చేశారు.గాడి తప్పిన వైకాపా పాలనపై ఎప్పటికప్పుడు నిరసన కార్యక్రమాలు చేపట్టిన తెలుగుదేశం పార్టీ నాయకులపై పోలీసులను అడ్డు పెట్టుకుని,భయ భ్రాంతులకు గురిచేశారన్నారు.తెదేపా అధికారంలోకి వస్తే అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయన్న ఆయన జగన్ రెడ్డి నిరంకుశత్వం, నిర్బంధాలకు 2024 ఎన్నికల్లో ప్రభుత్వానికి ప్రజాతీర్పు చెంపపెట్టులా ఉండాలన్నారు. ప్రజలకు ఎటువంటి అభివృద్ధి చేయకపోగా,భారాలు మోపిన ఘనత వైకాపా ప్రభుత్వానిదన్నారు. నిత్యావసరాల నుండి రైతుల పనిముట్ల వరకు అన్నింటా ధరలు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేసిందని ఆరోపించారు.గుణపాటి పాలెంలో పెద్ద ఎత్తున ప్రజాదరణ, అడుగడుగునా నీరాజనాలు పలకడంతో సైకిల్ స్పీడ్ పెంచి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కామిరెడ్డి సునీల్ రెడ్డి,గుంపర్ల చిన్నారావు,మారంరెడ్డి జనార్దన్ రెడ్డి, అరవపాలెం సర్పంచ్ నల్లారెడ్డి రాజేష్ రెడ్డి, కాపులూరు చెంచురామాచారి,మోహన్ రెడ్డి, కల్లూరు మణి,సిహెచ్ మురళీధర్, శీనయ్య, అంకయ్య,రమేష్,శ్రావణ్, నాగరాజు స్థానిక నాయకులు శోభన్ బాబు, చిన్న కస్తూరయ్యలతో పాటు నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
బుధవారం 7 ఫిబ్రవరి 2024

# ఈనెల 10,11 తేదిల్లో ఇన్ స్పైర్-మనక్..!



- జిల్లాస్థాయి ఎగ్జిబిషన్ శ్రీకాళహస్తిలో
- డీఈఓ వి. శేఖర్
- సైన్స్ ఎగ్జిబిషన్ కార్యాచరణపై అధికారులతో సమీక్ష

**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** విద్యార్థుల్లో శాస్త్రీయ ప్రతిభను వెలికితీసి వారిని బాల శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, శాస్త్ర సాంకేతిక మండలి, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ సంయుక్తంగా ఏటా నిర్వహిస్తున్న ఇన్‌స్పైర్%--%మనక్ ఎగ్జిబిషన్ తిరుపతి జిల్లాస్థాయి ఎగ్జిబిషన్ ను శ్రీకాళహస్తి ఆర్పిబిఎస్ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నందుఈనెల 10,11వ తేదీన నిర్వహిస్తున్నామని, ఇందులో మండల స్థాయిలో ఇన్‌స్పైర్%--% మనక్ ఎగ్జిబిషన్ ద్వారా సెలెక్ట్ అయిన విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచే విధంగా సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొంటారని తిరుపతి జిల్లా డీఈఓ డాక్టర్ వి శేఖర్ పత్రిక సమావేశంలో తెలియజేశారు. ముందుగా శ్రీకాళహస్తి మండల ఎంఈఓ భువనేశ్వరి, డిఎస్ఓ భాను ప్రసాద్, ప్రైవేటు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో ఇన్‌స్పైర్%--% మనక్ సైన్స్ ఎగ్జిబిషన్ కార్యాచరణ పై రివ్యూ నిర్వహించారు. డిఇఓ డాక్టర్ వి శేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ ప్రతిభను వెలికితీసి వారిని బాల శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, శాస్త్ర సాంకేతిక మండలి, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ సంయుక్తంగా ఏటా దేశంలో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఇన్‌స్పైర్%--% మనక్ పేరిట అవార్డులు అందిస్తున్నాయి. విద్యార్థులను బాల శాస్త్రవేతలుగా తీర్చిదిద్దడమే ఇన్‌స్పైర్%--%మనక్ వైజ్ఞానిక ప్రదర్శన ఉద్దేశం. పాఠశాల విద్యార్థుల్లో వినూత్న ఆలోచనలను రేకెత్తించి.. హవారిని పరిశోధన వైపు మళ్లించే ప్రతిష్ఠాత్మక ఇన్‌స్పైర్ పోటీలకు సంబంధించి.. నిర్వహిస్తున్నామని, ఈ పథకానికి ఎంపికైన విద్యార్థుల ప్రాజెక్టుల తయారీకి ముందుగానే కేంద్ర ప్రభుత్వంరూ. 10 వేల సాయం విద్యార్థి అకౌంటు ద్వారా అందిస్తోంది.ఈ సైన్స్ ఎగ్జిబిషన్ను ఈనెల 10 ,11 వ తేదీన జిల్లాస్థాయి ఇన్‌స్పైర్%--% మనక్ సైన్స్ ఎగ్జిబిషన్ ను శ్రీకాళహస్తిలోని ఆర్పిబిఎస్ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నందు నిర్వహిస్తున్నామని, ఇందులో మండలస్థాయిలో విజేతలైన 371 విద్యార్థులు పాల్గొని వారి నైపుణ్యాన్ని కనబరిస్తారని సెలెక్ట్ అయిన విద్యార్థులు స్టేట్ లెవల్ కు పోతారని తెలియజేశారు.

# సి.సి కెమెరాల ఏర్పాటును వేగవంతం చేయండి

- కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్

**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో మొదటి సారిగా నెల్లూరు నగర వ్యాప్తంగా అన్ని ప్రధాన ప్రాంతాల్లో సి.సి కెమెరాల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాలతో సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మొత్తం 200 ప్రాంతాలను గుర్తించామని, ఇప్పటికే 50 ప్రాంతాల్లో నిఘా కెమెరాలను ఏర్పాటు చేసి వాటి పనితీరును పర్యవేస్తున్నామని తెలిపారు. నగర పాలక సంస్థలోని కమాండ్ కంట్రోల్ విభాగానికి అనుసంధానిస్తూ నిరంతర పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణ, దొంగతనాలు, ప్రమాదాలను గుర్తించడంతో పాటు అనుమానాస్పద వ్యక్తుల కదలికలను సైతం సి.సి కెమెరాల సహాయంతో నేరుగా కంట్రోల్ కేంద్రం నుంచే పరిశీలించనున్నామని కమిషనర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ. సంపత్ కుమార్, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, అధికారులు పాల్గొన్నారు.



# జిల్లాలో ధాన్యం కొనుగోలుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ హరినారాయణన్
- జిల్లాలో 2,60, 03 ఎకరాల్లో వరి సాగు
- 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా
- వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి
- రైతులకు ఇబ్బంది తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టండి

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** రైతులు పండించిన ధాన్యం కొనుగోలుకు ఇప్పటి నుండే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ క్యాంపు ఎలా కార్యాలయంలో ధాన్యం సేకరణపై జాయింట్ కలెక్టర్ తో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయడానికి తగినన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం సేకరణ చేపట్టే క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. ఏ ఒక్క రైతు కూడా తాను పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధర రాలేదని బాధపడకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరం మేరకు గన్ని బ్యాగులు కొనుగోలు కేంద్రాల వద్ద సిద్ధంగా ఉంచాలన్నారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వీలున్నంతవరకు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో, రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వ గోడౌన్లలో నిల్వచేయాలని అవసరమైతే ప్రైవేట్ గోదాములు వినియోగించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు ఈక్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక ముందే రైతు భరోసా కేంద్రాల వారీగా ధాన్యం ఉత్పత్తి వివరాలను పౌరసరఫరాల శాఖకు అందజేయాలన్నారు. మార్కెటింగ్ అధికారులు తేమ కొలిచే మీటర్లు, తూకాలు తార్పాలిన్లు, తదితర ఇతర



పరికరాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకానికి క్వింటాలు రూ.2203లు, కామన్ వెరైటుకి రూ.2183 లు ప్రకటించి నందున , అంతకు తక్కువ కాకుండా రైతుకు కనీస మద్దతు ధర లభించడానికి రైస్ మిల్లర్లు అసోసియేషన్ లతో ఫుడ్ కార్పొరేషన్ అధికారులతో, వ్యవసాయ, మార్కెటింగ్ ప్రొక్యూర్మెంట్ కమిటీలతో సమావేశాలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ కు సూచించారు. జిల్లాలో 2,60,03 ఎకరాలలో వరి సాగు జరుగుతున్న దని, ఎనిమిది లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నామని వ్యవసాయ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి కలెక్టర్లకు వివరించారు. సంబంధిత అధికారులందరూ సమన్వయంతో రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డి ఎం సివిల్ సప్లైస్ లక్ష్మీ నరసింహారావు, డీఎస్ఓ వెంకటరమణ, డిటిసి చందర్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ అధికారి రామకృష్ణ, ఏడి మార్కెటింగ్, సివిల్ సప్లై ఎ యస్ ఓ లు, డీటీలు, అధికారులు పాల్గొన్నారు.




# ఉద్యోగ జీవితంలో క్రీడలు ఆటవిడుపు, మానసిక ఉల్లాసం

- ఉపకులపతి ఆచార్య జిఎం. సుందరవల్లి
- వి ఎస్ యూ లో మహిళా ఉద్యోగులకు గేమ్స్

**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** కాకుటురులోని విక్రమ సింహపురి యూనివర్సిటీలో అంతర్ కళాశాలల మహిళా ఉద్యోగుల గేమ్స్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ కు ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి.యం. సుందరవల్లి, రిజిస్ట్రార్ ఆచార్య పి. రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ ప్రతి మనిషికి జీవితంలో క్రీడలు ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తాయని అలాగే ఉద్యోగ జీవితంలో ఎంతో ఒత్తిడి ఉంటుందని ఆ ఒత్తిడి నుంచి కొద్దిసేపు ఈ క్రీడల్లో పాల్గొనడం వల్ల ఆటవిడుపు, మానసిక ఉల్లాసం పొందవచ్చు ఈ క్రీడలకు వయసుతో సంబంధం ఉండదని తెలిపారు. ఈ యొక్క టోర్నమెంట్లో త్రో బాల్ గేమ్ లో విజేతలుగా డాక్టర్ సి. విజయకళ టీమ్ మరియు రన్నర్స్ గా ఎమ్. అమ్మాజీ టీమ్ గెలుపొందారు. ఈ విజేతల అందరికీ ఉపకులపతి ఆచార్య జి. యం. సుందరవల్లి, రిజిస్టార్ ఆచార్య పి. రామచంద్రా రెడ్డి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి. విజయ్ ఆనంద్ కుమార్ బాబు, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఆర్.మధుమతి, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ కె. సునీత, ఆర్గనైజింగ్ సెక్రటరీ వై. రవీంద్రమ్మ, డాక్టర్ ఎ. ప్రవీణ్ కుమార్, వివిధ కళాశాల నుండి 25 మంది మహిళా ఉద్యోగులు పాల్గొని టోర్నమెంట్ ని విజయవంతం చేశారు.

# శివయ్య సన్నిధిలో హిమాచల్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి

**శ్రీకాళహస్తి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** హిమాచల్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జైరాం సింగ్ ఠాగూర్ కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. ముందుగా వీరిని బిజెపి పట్టణ అధ్యక్షుడు గరిగిపాటి రమేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు దక్షిణ గోపురం ఆలయ వేదపండితులతో కలిసి వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం హిమాచల్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జైరాం సింగ్ ఠాగూర్ తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ఐదువేలరూపాయల రాహు కేతు పూజలు నిర్వహించుకున్నారు, అనంతరం స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు, దర్శనానంతరం గురుదక్షిణామూర్తి వద్ద ఆలయ వేదపండితులుఆశీర్వాదం ఇవ్వగా స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ అధికారులు హిమాచల్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జైరాం సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ అయోధ్యలో రామయ్య జన్మస్థలంలో రామయ్య ప్రాణప్రతిష్టతో దేశంలో సనాతన ధర్మం పూర్తిస్థాయిలో విస్తరిస్తుందని, మన పురాతన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందజేయవలసిన ఆవశ్యకత ఉందని, రామయ్య ప్రాణప్రతిష్ట అనంతరం ప్రతి ఒక్కరు దేశంలోని ప్రధాన ఆలయాలను దర్శించుకుంటున్నారని ,ఈ నేపథ్యంలో తాను ఈరోజు తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ,అనంతరం శ్రీ కాళహస్తీశ్వరుని దర్శించుకున్నానని, దేశంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలన్నారు.



## మరోసారి పీసీసీ అధికార ప్రతినిధిగా లేళ్లపల్లి. సురేష్ బాబు

**▶▶ నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ హర్షం**



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆస్తుల పరిరక్షణ కమిటీ ఛైర్మన్ చేవూరు. దేవకుమార్ రెడ్డి సహకారంతో 40 సంవత్సరాల అపార రాజకీయ అనుభవం కలిగిన లేళ్లపల్లి. సురేష్ బాబు మరోసారి కూడా పీసీసీ అధికార ప్రతినిధిగా నియమించబడినందుకు హార్దిక శుభాకాంక్షలతో నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ హర్షం వ్యక్తం చేసింది. 1977 ఎన్ఎస్ యుఐ జిల్లా కార్యదర్శిగా విద్యార్థి దశలోనే రాజకీయ అరంగేట్రం చేసిన సురేష్ బాబు ఆ తర్వాత వరుసగా కావాలి తాలూకు యూత్ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడిగా, నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అనంతరం 1991 నుంచి 2003 వరకు 12 సంవత్సరాల పాటు నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడిగా పనిచేశారు. ఆపై 2001 నుంచి 2015 వరకు నెల్లూరు జిల్లా కావలి తాలూకు విశ్వనాథరావు పేట మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచిగా కూడా పనిచేసి రికార్డు సృష్టించిన లేళ్లపల్లి.సురేష్ బాబు, 2015 నుండి 2020 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సభ్యులు (పీసీసీ సభ్యులు)గా కూడా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. 2021 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియమించబడిన లేళ్లపల్లి.సురేష్ బాబు వరుసగా రెండవ సారి కూడా పీసీసీ అధికార ప్రతినిధిగా తన సేవలు కాంగ్రెస్ పార్టీకి అందించాలని పీసీసీ పత్రికా మరియు మీడియా సెల్ అధ్యక్షుడు డా.నర్రెడ్డి.తులసీ రెడ్డి నియామక ఉత్తర్వులు విడుదల చేశారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

**▶▶ కమిషనర్ వెంకటేశ్వర్లు వెల్లడి**

**రాము –గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** గూడూరును పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దేం దుకు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ప్రధాన కాలువల్లో పేరుకు పోయిన సిల్టును తొలగిస్తున్నారు.అలాగే వీధుల్లో చెత్తా చెదారాలు లేకుండా చొరవ తీసుకుంటున్నారు.ఈ క్రమంలో భాగంగానే పట్టణంలో ఏర్పాటై ఉన్న డివైడర్ల మధ్య పిచ్చి మొక్కలను తొలగిస్తూ పరిశుభ్రంగా ఉండేలా చేస్తున్నారు. ప్రతి రోజూ ఉదయం వేళల్లో వార్డుల్లో తిరుగుతూ..చెత్తా చెదారాలు లేకుండా చూడడమే కాకుండా మురుగు కాలువల్లో సిల్టును సిబ్బందితో తొలగిస్తున్నారు.ప్రధాన వ్యాపార కూడలి ప్రాంతాల్లో చర్యలు చేపట్టారు. సాయి బాబా మందిరం,ఆర్టీసీ డిపో,సంగం థియేటర్ కూడలి,ఆసుపత్రి రోడ్డు తదితర ప్రాంతాల్లో ఉన్న డివైడర్ల మధ్యలో పిచ్చి మొక్కలు మొలిచి ఉండడంతో వాటిని తొలగించే ప్రక్రియను పురపాలక సంఘం చేపట్టింది..ఏపుగా పెరిగిన మొక్కల మధ్య చెత్తా చెదారాలు కూడా ఉండడంతో వాటిని శుభ్రం చేశారు.అలాగే రహదారులను చిమ్మి శుభ్రం చేస్తున్నారు. చాలా కాలం నుండి పిచ్చి మొక్కలను తొలగించక అలాగే వదిలేశారు వాటిని శుభ్రం చేసే పనిలో పడ్డారు. ఎక్కడైనా మున్సిపాలిటీ పనివారు సక్రంగా పని చేయకపోతే నాకు ఒక మిస్డ్ కాల్ ఇవ్వండి నేను మీకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు .అంతేకాకుండా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మా మున్సిపాలిటీ పనివాళ్ళు మీ ఇంటికి వస్తారు వాళ్ళ చేతికి ఆ చేతను ఇచ్చి మున్సిపాలిటీకి సహకరించమని. గూడూరు నీ క్లీన్ గూడూరుగా చేసే బాధ్యత నాది అందుకుగూడూరు ప్రజలు నాకు సహకరించవలసిందిగా తెలియజేశారు.



# చంద్రగిరిలో కొనసాగుతున్న ఓట్ల పరంపర

**▶▶ రాష్ట్రంలో మొదటి స్థానంలో చంద్రగిరి**

**▶▶ ఏకంగా ఒక్కో వ్యక్తికి నాలుగు ఓట్లు**

**▶▶ దొంగ బోగస్ ఓట్లకి ఆద్యుడు చెవిరెడ్డినే..**

**▶▶ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన టీడీపీ మహిళా నేత పులివర్తి సుధారెడ్డి...**



**చంద్రగిరి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి నియోజకవర్గంలో ఇంకా దొంగ ఓట్లు నమోదు పరంపర కొనసాగుతోందని చిత్తూరు జిల్లా తెలుగు దేశం పార్టీ ఇన్చార్జ్, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ను కలిసిన ఆమె దొంగ, బోగస్ ఓట్లు ఏరివేయాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఓటమి భయంతో దొంగ ఓట్లు నమోదు చేయిస్తున్నారని ఆమె పులివర్తి సు ధారెడ్డి ఆరోపించారు. గత 7 నెలలుగా ప్రాణాలు పణంగా పెట్టి పోరాటం చేయడంతో 22వేలు ఓట్లు రిజెక్ట్ చేశారని మళ్లీ వేల సంఖ్యలో దరఖాస్తులు పుట్టుకు వస్తున్నాయన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఏకంగా ఓక్కో వ్యక్తికి 4 ఓట్లు గుర్తించామని చెప్పారు. ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తి ఏం సందేశం ఇస్తున్నారని ఎమ్మెల్యేను నిలదీశారు. గత యాడాది ఏప్రిల్ నుంచి 22వ తేదీ జనవరి 2024 వరకు 127406 ఓట్లు దరఖాస్తు చేయగా 44,826 ఓట్లు రిజెక్ట్ చేశారని చెప్పారు. 78018 ఓట్లు ఆమోదించారని అన్నారు. ఇంకా 4562 పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఈ స్థాయిలో ఓట్లు ఆమోదించడంతో రాష్ట్ర చరిత్రలో చంద్రగిరి మొదటి స్థానంలో నిలిచిందని ఆమె మండిపడ్డారు. పది మందికి కనిపించే ఆయన రూపం వేరని.. ఎవ్వరికి తెలియని అసలు రూపం వెరే ఉందన్నారు. అలాగే పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి ఓటర్ల తుది జాబితా సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆమె కలెక్టర్ ను కోరారు.

# ఏపీ ఎన్జీవో నేతల ప్రకటనలను నమ్మే స్థితిలో ఉద్యోగులు లేరు

**▶▶ ఎన్నికల కోడ్ వేళ బండి నోట సమ్మె మాట హాస్యాస్పదం**

**▶▶ ఏపీ ఎన్జీఓ కంటే అంగన్వాడీ సంఘాలే బెటర్**



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** రాష్ట్రంలో ఉద్యోగుల సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం అయినందున అవసరం అయితే సమ్మె చేస్తాం అంటూ ఏపీఎన్జీఓ నేత బండి శ్రీనివాసరావు చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఎస్సీ ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ తెలిపారు. నెల్లూరు లో జరిగిన ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమాలు ఎలా చేయాలో, ఉద్యమ స్ఫూర్తి ఎలా ఉంటుందో అంగన్వాడీ సంఘాలను చూసి ఎన్జీఓ నేతలు తెలుసుకోవాలని సురేష్ బాబు సూచించారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వం విఫలం అయిందన్న విషయం ప్రభుత్వ పదవీకాలం పూర్తయ్యేవరకు ఏపీఎన్జీవో నేతలకు తెలియలేదా అని ప్రశ్నించారు.పిఆర్సీ విషయంలో ఉవ్వెత్తున ఎగసిన ఉద్యోగుల ఉద్యమాన్ని నీరుగార్చిన ఘనత ఏపీ ఎన్జీవో నేతలకే దక్కుతుందన్నారు. సమస్యల పరిష్కారానికి ఎన్నికల కోడ్ వచ్చే వేళ ప్రభుత్వంపై కాకుండా ఎన్నికల సంఘంపై ఉద్యమాలు చేస్తారా అని ప్రశ్నించారు. ఉద్యోగులకు ప్రభుత్వం చేయాల్సిన దానికంటే చాలా ఎక్కువే చేసిందని ,గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇంత బాగా చేయలేదని ముఖ్యమంత్రికి పాలాభిషేకం చేసిన ఏపీ ఎన్జీవో నేతలు ఇప్పుడు ప్రభుత్వం విఫలం అయ్యిందంటూ ఉద్యోగులను మరోసారి రెచ్చకొట్టే ప్రకటనలు చేయటం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంపై ఉద్యోగుల్లో ఉన్న వ్యతిరేకతను తొలగించుకొనేలా క్షేత్ర స్థాయిలో ఉద్యోగుల ఆకాంక్షలు, సమస్యలపై తమ నిఘా వ్యవస్థ(ఇంటిలిజెన్స్) ద్వారా సమాచారం సేకరించి తక్షణమే ప్రధాన పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు మందా బాబ్జి,రావూరి రమణయ్య,కొమ్మల కృష్ణయ్య,విడవలూరు శ్రీకాంత్, కొల్లూరు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# డా " వైయస్సార్ స్మృతి వనం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**▶▶ వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి**



**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా జరిగిన మేనకూరు వైయస్సార్ స్మృతి వనం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. మేనకూరు సెజ్ ప్రాంతంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ రాజశేఖర్రెడ్డి జ్ఞాపకార్థం ఒక కోటి యాభై లక్షల రూపాయల తన స్వంత నిధులతో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి సకల సౌకర్యాలతో నిర్మించిన వైయస్సార్ శృతి వనాన్ని ఆదివారం రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించిన విషయం తెలిసిందే. కట్టా సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన సతీమణి నాయుడుపేట జడ్పిటిసి సభ్యులు కట్టా జ్యోతి రెడ్డి,ఆయన సోదరులు వైసిపి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా వెంకటరమణారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కట్టా కమలాకర్ రెడ్డి, విజయ డైరీ డైరెక్టర్ కట్టా భవాని శంకర్ రెడ్డి, కట్టా కోటారెడ్డిల సహకారంతో వైయస్సార్ శృతి వనం ప్రారంభోత్సవ కార్యక్రమ అంగరంగ వైభవంగా జరిగింది.తన స్వంత నిధులతో వైఎస్సార్ శృతి వనం ఏర్పాటు చేసి,వైయస్సార్ కీర్తి ఈ ప్రాంత ప్రజలకు గుర్తుండి పోయేలా ప్రారంభోత్సవం చేయించిన కట్టా సుధాకర్ రెడ్డిని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అభినందించారు. ఈ నేపథ్యంలో కట్టా సుధాకర్ రెడ్డి మంగళవారం విలేకరులతో మాట్లాడారు.మేనకూరు వైయస్సార్ స్మృతి వనం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రజలు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులుకు సుధాకర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కృషి సహకారంతో మేనకూరులో ఏర్పడిన సెజ్ లోని పరిశ్రమల్లో వేలాదిమందికి ఉపాధి అవకాశాలు కలిగాయన్నారు. సెజ్ పుణ్యమా అని ఈ ప్రాంతం సుభిక్షంగా ఉందని ఆయన తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేసిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం తాను నిర్మించిన వైయస్సార్ స్మృతి వనాన్ని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించడంతో తన ఆశయం నెరవేరిందని సుధాకర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.మేనకూరు అభివృద్ధి,వైసీపీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని ఆయన తెలియజేశారు.

ప్రజాప్రశ్న
బుధవారం 7 ఫిబ్రవరి 2024

# తెల్లరాయి తరలిపోతోంది!

- పక్కదారి పడుతున్న సంపద ..
- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి....!
- యథేచ్ఛగా వైట్ క్వార్ట్జ్ అక్రమ క్వారీయింగ్
- లారీల ద్వారా చెన్నైకు రవాణా
- అక్కడి నుంచి విదేశాలకు తరలింపు
- ప్రభుత్వ ఖజానాకు రూ.కోట్లలో గండి
- చోద్యంచూస్తున్న అధికారులు
- నెలవారీ మామూళ్లు ముడుతున్నట్లు ఆరోపణలు



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** గూడూరు మండలం ప్రాంత కొంత మంది అక్రమార్కులు తెల్లరాయి ఇష్టారాజ్యంగా తరలించేస్తున్నారు.. అక్రమార్జన కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. ఆదాయం వచ్చే ప్రతి ఒక్క అవకాశాన్నీ సద్వినియోగం చేసుకుంటున్నారు. మండలంలోని మేఘనూరు ,అయ్యవారిపాలెం, కాండ్ర , ఏందోడు కొండగుంట, కుందాం, ఇంకా తదితర గ్రామాల్లోతెల్లరాయి (వైట్ క్వార్ట్జ్) అక్రమ క్వారీయింగ్, రవాణా ఇందుకు ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తోంది. గూడూరు మండలం లో ప్రభుత్వ సంపద పెద్ద ఎత్తున పక్కదారి పడుతోంది. ఆ సంపదను కాపాడడంతో పాటు ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చేలా వ్యవహరించాల్సిన అధికారులు మాఫియాతో చేతులు కలిపి విలువైన సంపదను కొల్లగొడుతున్నారు అని విమర్శలు వెల్లు వెతుతున్నాయి . దీంతో కోట్ల విలువైన తెల్లరాయి,సంపద దొడ్డిదారిన తరలిపోతోంది. ఫలితంగా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. ఖనిజ సంపదకు గూడూరు నియోజకవర్గం లోటేకా లేదు. గ్రానైట్ , కంకర , తెల్లరాయి , ఎర్రమట్టి , గ్రావెల్ , ఇసుక , సిలికా , మైకా వంటి విలువైన ఖనిజ సంపద ఆయా ప్రాంతాల్లో పుష్కలంగా అందుబాటులో ఉంది. అయితే ఆయా మైనింగ్‌లకు సంబంధించి ప్రభుత్వం కొత్తగా కొన్ని అనుమతులు ఇస్తుంది. తద్వారా ప్రభుత్వానికి కొంత ఆదాయం కూడా వస్తుంది. అయితే అవే అనుమతుల ముసుగులో పెద్ద ఎత్తున విలువైన సంపదను దోచుకుంటున్నారు. అక్రమాలను అడ్డుకునేందుకు ప్రభుత్వం నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినా .. వాటి కళ్లుగప్పి మాఫియా దర్జాగా సంపదను బొక్కేస్తున్నారు. అందుకు ఆయా శాఖల పరిధిలో కొంతమంది అధికారులు మాఫియాకు సహకరిస్తున్నారు అని ఆరోపణలు ఉన్నాయి.. తమ అవినీతి అక్రమాలు వెలుగు చూడకుండా ఉండేందుకు అధికారులు మొక్కుబడి తనిఖీలతో నామ్‌కే వాస్తుగా ఒక్కటెండు కేసులను నమోదు చేసికోట్లాది రూపాయలు విలువైన సంపద పొరుగు రాష్ట్రాల తరలిపోతోంది.



## ఏపీ ఎన్జీవో నేతల ప్రకటనలను నమ్మే స్థితిలో ఉద్యోగులు లేరు

**నెల్లూరు :** రాష్ట్రంలో ఉద్యోగుల సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం అయినందున అవసరం అయితే సమ్మె చేస్తాం అంటూ ఏపీఎన్జీఓ నేత బండి శ్రీనివాసరావు చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఎస్సీ ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ తెలిపారు. నెల్లూరు లో జరిగిన ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమాలు ఎలా చేయాలో, ఉద్యమ స్ఫూర్తి ఎలా ఉంటుందో అంగన్వాడీ సంఘాలను చూసి ఎన్జీఓ నేతలు తెలుసుకోవాలని సురేష్ బాబు సూచించారు. ఉద్యో గుల సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వం విఫలం అయిందన్న విషయం ప్రభుత్వ పదవీకాలం పూర్తయ్యేవరకు ఏపీఎన్జీవో నేతలకు తెలియలేదా అని ప్రశ్నించారు.పిఆర్సీ విషయంలో ఉవ్వెత్తున ఎగసిన ఉద్యోగుల ఉద్యమాన్ని నీరుగార్చిన ఘన త ఏపీ ఎన్జీవో నేతలకే దక్కుతుందన్నారు. సమస్య ల పరిష్కారానికి ఎన్నికల కోడ్ వచ్చే వేళ ప్రభు త్వంపై కాకుండా ఎన్నికల సంఘంపై ఉద్య మా లు చేస్తారా అని ప్రశ్నించారు. ఉద్యోగులకు ప్రభు త్వం చేయాల్సిన దానికంటే చాలా ఎక్కువే చేసిం దని ,గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇంత బాగా చేయలేదని ముఖ్యమంత్రికి పాలాభిషేకం చేసిన ఏ పీ ఎన్జీవో నేతలు ఇప్పుడు ప్రభుత్వం విఫలం అయ్యిందన్నారు.

## ఒప్పంద జీ.వో.లను వెంటనే జారీ చేయాలి

**రాము -గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** .గూడూరు లో మున్సిపల్ కార్మికులు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఏ.పీ. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సి.ఐ.టి.యు. అనుబంధం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమ్మె పోరాటం విరమించి నెల రోజులు కావస్తున్న జీ.వో.లు జారీ చేయడంలో ప్రభుత్వం ఆలసత్వాన్ని నిరసిస్తూ ఏ.పీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సి.ఐ.టి.యు. ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. సమ్మె ముగింపు రోజు జరిగిన ఒప్పందాల మేరకు జీవోలను రెండు లేదా మూడు రోజుల్లో జారీ చేస్తామని నాడు "గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్" అధికారులు హామీ ఇచ్చారని ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్ ,సెమీ స్కిల్డ్ జీతాలు చెల్లింపు విషయమై ఇప్పటివరకు మినిట్స్ కాపీ తో పాటు ఒప్పందం కుదుర్చుకున్న జీ.వో.లు జారీ చేయలేదని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కాలయాపన విడనాడి తక్షణమే జీవోలను జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం వినతి పత్రం ఏ.వో. అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు బి.రమేష్, కార్యదర్శి ధారా కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు పెంచల ప్రసాద్,(పి.పి) బి.మురళి, శ్రామిక మహిళా సంఘం అధ్యక్షురాలు బి. ప్రభావతి, కార్యదర్శి సంపూర్ణమ్మ , రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్, సి.ఐ.టి.యు పట్టణ అధ్యక్షులు బి.వి.రమణయ్య, కార్యదర్శి సురేష్, బి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..




# రెవెన్యూ శాఖలో కలెక్షన్ రాజాలు




- పట్టాకు వేల రూపాయలు డిమాండ్ చేస్తున్న వైనం..
- విసిగిన పోతున్న ప్రజలు, రైతులు
- పట్టించుకోని ఉన్నత అధికారులు

**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఓజిలి రెవెన్యూ శాఖలో అవినీతి రాజ్యమేలుతోంది. మండలంలోని రెవెన్యూ శాఖలో కలెక్షన్ రాజుల అవతారం ఎత్తుతున్నారు కొంతమంది అధికారులు.ఏ చిన్న పని కోసం వెళ్లినా.పైసా లేనిదే ఫైల్ ముట్టడం లేదు అని ఆరోపణలు ఉన్నాయి. లంచం ఇచ్చుకోని వారు వస్తే చెప్పులు అరిగే వరకు తిరిగినా పని అవుతుందన్న గ్యారెంటీ లేదు అని ప్రజలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఓజిలి రెవెన్యూ శాఖకు అవినీతి చెద పట్టిం ది. తరచూ వ్యవసాయ భూముల పట్టా పాసు పుస్తకాలు పంపిణీకి, ఇతరత్రా పనులు చేయడానికి ఈ శాఖలోకి కొంద రు అధికారులు బాధితుల నుంచి లంచం డిమాండ్ చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. వివిధ పనుల నిమిత్తం రెవిన్యూ కార్యాలయానికి వస్తున్న ప్రజలను అధికారులు పట్టించుకోవడంలేదని అధికారుల్లో మార్పు రావడం రావడంలేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . మరికొంత మంది అధికారులు ప్రైవేట్ వ్యక్తులను నియమించుకుని సామాన్యులను లంచాల కోసం పట్టి పీడిస్తున్నారు అని ఆరోపణలు ఉన్నాయి.మారుతున్న కాలానుగుణంగా అందరూ మారాలనే సామెతను రెవెన్యూ అధికారులు వంట పట్టించుకున్నారు. ఏసీబీ అధికారులకు దొరక్కుండా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. బాధితుల నుండి నేరుగా తీసుకుంటే ఏసీబీలకు పట్టుబడుతున్నామని ప్రైవేటు వ్యక్తులను నియమించుకుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదని పలువురు రెవెన్యూ అధికారులు ప్లాన్ చేస్తున్నారు అని బయట గుసగుసలు వినిపిస్తున్నాయి. డబ్బులిస్తేనే కదులుతున్న ఫైల్స్ రెవెన్యూ కార్యాలయానికి వెళ్లిన ప్రతి ఒక్కరికి దగ్గర ఏ చిన్న పనికైనా మొదట ఎంత డబ్బుఇస్తావని అడిగిన తర్వాతే నీ పనేందని అడుగుతున్నారని పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.డబ్బులివ్వని వారి పరిస్థితి మరీ ఘోరంగా తయారైంది. డబ్బులివ్వని వారిని నేరుగా డబ్బులు అడగలేక ఇవాళ కాదు. సర్వర్ డౌన్ ఉంది. ఆ సారు లేడు .. ఈ సారు లేడు .. రేపు రాపో .. ఎల్లుండి రాపో .. అంటూ సాకులు చెబుతూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిప్పించుకుంటున్నారు . ఓజిలి రెవెన్యూ అధికారులపై ప్రత్యేక దృష్టి సారించి అవినీతిని అంతమొందించాలని ప్రజలు కోరుతున్నారు.